ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు
జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO
ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 03-12-2025 సంపుటి : 1 సంచిక :167 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## ఈ నెల 4,5 తేదీలలో ఇండియాలో పర్యటించనున్న పుతిన్

రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన ఖరారు అయింది.

ఈ నెల 4,5 తేదీలలో పుతిన్ ఇండియాలో పర్యటించనున్నారు.



రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన ఖరారు అయింది. మిగతా 2లో

## అందుకే మోదీ మాటను ప్రపంచ నేతలు వింటున్నారు

భారత్ బలం పెరగడం వల్లే మోదీ మాటను శ్రద్ధగా వింటున్నారన్న భగవత్

ఆర్ఎస్ఎస్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కీలక వ్యాఖ్యలు

సమాజాన్ని ఏకం చేసే పనిలో ఆలస్యంపై ఆత్మపరిశీలన అవసరమని వ్యాఖ్య



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడినప్పుడు ప్రపంచ దేశాల నేతలు ఎంతో శ్రద్ధగా వింటున్నారని, దీనికి కారణం అంతర్జాతీయ వేదికపై భారత్ బలం, సత్తా ప్రదర్శితం కావడమేనని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. భారత్‌కు దక్కాల్సిన మిగతా 2లో

## ట్రంప్ ఎనర్జీ లెవల్స్ ఏమాత్రం తగ్గలేదా?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై పుకార్లు షికార్లు చేయడం సాధారణంగా మారిపోయింది.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై పుకార్లు షికార్లు చేయడం సాధారణంగా మారిపోయింది. ఆయన మునుపటిలా లేరని.. ఎనర్జీ లెవల్ దారుణంగా పడిపోయిందని.. బహుశా వయోభారమే అందుకు కారణమై మిగతా 2లో

## 'అప్పులు.. గొప్పలు.. అబద్ధాలు తప్ప బాబు చేసిందేమీ లేదు'




- కూటమి సర్కార్ పోకడలు చూస్తే.. ఇది ప్రజాస్వామ్యమా? అనిపిస్తుందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు మండిపడ్డారు.
- మనం బాగుండాలనే స్వలాభమే కనిపిస్తుంది తప్ప.. ప్రజల బాగు కోసం ఆలోచించడం లేదు' అని చంద్రబాబు ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.
- "గత చంద్రబాబు పాలనలో లిక్కర్ స్కామ్ అవినీతి జరిగిందని 2023లో సీఐడీ కేసు పెట్టింది.

కూటమి సర్కార్ పోకడలు చూస్తే.. ఇది ప్రజాస్వామ్యమా? అనిపిస్తుందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు మండిపడ్డారు. మనం బాగుండాలనే స్వలాభమే మిగతా 2లో

## ట్రాన్స్ మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు
# చర్యలు చేపట్టాలి

పేదల సేవలో ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి

సూపర్ సిక్స్‌ను కొంతమంది ఎగతాళి చేస్తే తాము సూపర్ హిట్ చేశామని వ్యాఖ్య

తెలంగాణ సహా పొరుగు రాష్ట్రాల్లో అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడి

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగాలని సీఎం చంద్రబాబు అన్నారు.


విద్యుత్ సరఫరా, పీఎం కుసుమ్, సోలార్ రూఫ్ టాప్, విద్యుత్ ఉత్పత్తి, పంపిణీలో వ్యయం తగ్గింపు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు

ట్రాన్స్ మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంఓయూలు కుదుర్చుకోవాలని సూచించారు.

రాష్ట్రంలో పీఎం కుసుమ్ సహా సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు కావాలని ఆదేశించారు.

- పవన్ కల్యాణ్ పదేపదే చెబుతున్నట్లు జరగాలి
- రాష్ట్రంలో ఎన్డీయే కూటమి 15-20 ఏళ్లు అధికారంలో ఉండాలి
- 2047 నాటికి స్వర్ణాంధ్ర ద్వారా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడతాం
- నటనతో కష్టపడుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ఆ మాట చెప్పినందుకు ప్రజలు మాకు అనూహ్య మద్దతు ఇచ్చారు
- విద్యుత్ పొదుపుపై అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి



ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలన్నారు. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు సద్వినియోగం చేసుకునే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగాలని సీఎం చంద్రబాబు అన్నారు. విద్యుత్ సరఫరా, పీఎం కుసుమ్, సోలార్ రూఫ్ టాప్, విద్యుత్ ఉత్పత్తి, పంపిణీలో వ్యయం తగ్గింపు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మిగతా 2లో

## రూ. వెయ్యి పెంచేందుకు ఆయనకు ఐదేళ్లు పట్టింది



- పింఛన్ సొమ్ము రూ.వెయ్యి పెంచేందుకు జగన్‌కు ఐదేళ్ల పట్టిందని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ విమర్శించారు.
- రాజీవ్ కాలనీ పంచాయతీలోని మరాఠీకాలనీ, 16వ డివిజన్‌లోని బాబానగర్, 38వ డివిజన్‌లోని కోవూరు నగర్‌లో ఆయన పింఛన్లు పంపిణీ చేశారు

పింఛన్ సొమ్ము రూ.వెయ్యి పెంచేందుకు జగన్‌కు ఐదేళ్ల పట్టిందని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ విమర్శించారు. రాజీవ్ కాలనీ పంచాయతీలోని మరాఠీకాలనీ, 16వ డివిజన్‌లోని బాబానగర్, 38వ డివిజన్‌లోని కోవూరు నగర్‌లో ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ... మిగతా 2లో

## ధాన్యం రైతుల సమస్యలకు చెక్..
# అందుబాటులోకి 1967 హెల్ప్‌లైన్

**రైతుల ఖాతాల్లోకి రూ. 2,830 కోట్లు జమ**

ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కంట్రోల్ రూమ్

రైతుల కోసం 1967 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ ప్రారంభం

ఈ ఖరీఫ్ సీజన్‌లో 11.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ



రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా విజయవాడ కానూరులోని మిగతా 2లో

## ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడాలంటూ సైన్యంపై ఒత్తిడి



దేశంలో భయానక పరిస్థితి నెలకొందన్న రేణుకా చౌదరి

రేణుక ఆర్మీని అవమానించారంటూ బీజేపీ తీవ్ర ఆగ్రహం

రేణుకా చౌదరి క్షమాపణ చెప్పాలని డిమాండ్

కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి కేంద్ర ప్రభుత్వంపై మిగతా 2లో

## కేసులను ఎదుర్కొనే దమ్ములేక
# మూసేయించుకుంటున్నారా?

**సీఎం చంద్రబాబుపై బొత్స ఆగ్రహం**

ఇది అధికార దుర్వినియోగానికి పరాకాష్ట

సాక్షులను, ఫిర్యాదుదారులను బెదిరిస్తున్నారు

తద్వారా కేసులను మూసివేయించుకుంటున్నారు

ఈ ధోరణికి అడ్డుకట్ట వేయాలని గవర్నర్‌కు విజ్ఞప్తి

న్యాయపోరాటానికి సిద్ధమని ప్రకటన



అవినీతి కేసులను ఎదుర్కొనే ధైర్యం లేక వాటి నుంచి తప్పించుకోవడానికి అడ్డదారులు తొక్కుతున్నారంటూ సీఎం చంద్రబాబుపై శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల అసైన్డ్ భూముల కుంభకోణం కేసు, మిగతా 2లో

## సీఎం ఇలాకాలో ఇలాంటి ఘటనలా..?



- గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతి గృహం లో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే
- ఈ మేరకు వారిని సిబ్బంది హుటాహుటిన స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సను అందజేస్తున్నారు.

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతి గృహం లో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు మిగతా 2లో

## భట్టిలా కమీషన్లు తీసుకోవడంలో
# నేను అన్‌ఫిట్

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాదిరిగా బిల్లుల మంజూరుకు 20-30 శాతం కమీషన్లు తీసుకోవడంలో తాను అన్‌ఫిట్ అని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు వ్యాఖ్యానించారు.

రాజకీయాల్లో హరీశ్‌రావు అన్‌ఫిట్ అంటూ భట్టి చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ.. ఆర్థికశాఖ మంత్రిగా పని చేసినప్పుడు కమీషన్లు తీసుకోవడం తనకు రాలేదన్నారు.

ఫ్రస్ట్రేషన్‌లో నోరు జారితే మొదటికే మోసం వస్తుందని, ఇష్టం వచ్చినట్టు మాట్లాడొద్దని భట్టిని హెచ్చరించారు.

థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణంలో 50వేలకోట్ల కుంభకోణం ఉందని తాను ఆరోపిస్తే.. దానిపై వివరణ ఇవ్వకుండా తన స్థాయిని దిగజార్చుకొని విమర్శలు చేశారని దుయ్యబట్టారు.

తెలంగాణ కోసం నిర్మించిన ప్లాంట్ నుంచి 2400 మెగావాట్ల కరెంటును తీసుకోవాలని, రూ.4.12కు యూనిట్ కరెంట్ ఇస్తామని ప్రభుత్వానికి ఎన్‌టీపీసీ లేఖ రాసిందని తెలిపారు.

కమీషన్ల కక్కుర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం సొంతంగా థర్మల్ ప్రాజెక్టుల నిర్మాణానికి సిద్ధపడుతోందన్నారు.

- విద్యుత్ శాఖలోని కీలక పోస్టుల్లో ఆంధ్రా వ్యక్తులు
- వారి కోసం తెలంగాణ ఉద్యోగులను బలి చేస్తున్నారు
- కాంగ్రెసది ప్రజా పాలన కాదు.. ద్రోహ పాలన: హరీశ్

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాదిరిగా బిల్లుల మంజూరుకు 20-30 శాతం కమీషన్లు తీసుకోవడంలో మిగతా 2లో

విద్యుత్‌ప్లాంట్ల ఒప్పందం ప్రకారం 25 ఏళ్లలో రాష్ట్ర ప్రజలపై రూ.82,000కోట్ల అదనపు భారం పడుతుందన్నారు. విద్యుత్‌శాఖలోని కీలక విభాగాల్లో ఆంధ్ర ప్రాంతానికి చెందిన అధికారులను వరుసగా నియమించడం దుర్మార్గమని, రాష్ట్రంలో కాంగ్రెస్ అందిస్తున్నది ప్రజాపాలన కాదని.. తెలంగాణ ద్రోహ పాలన అని విమర్శించారు.



## కేసీఆర్ శకం ఇక ముగిసినట్లే



- మర్రి చెన్నారెడ్డి లాంటి నాయకుడు లేరు.. వర్ధంతి వేళ టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు
- గాంధీ భవన్‌లో జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

గాంధీ భవన్‌లో జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

# ఆటా పాటలతో... చిన్నారుల వికాసానికి బాటలు వేయాలి

గాయత్రి వార్తలు

ఆటా పాటలతో చిన్నారుల వికాసానికి బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. గుంటూరు నగరంలోని వాసవినగర్ మోడల్ ఫౌండేషన్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫౌండేషన్ స్కూల్ లో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రంతో సహా ఐదవ తరగతి వరకు ఉన్న అన్ని తరగతులను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులను పరిశీలించారు. వారి ఎత్తు, బరువులను స్వయంగా పరిశీలించారు.



ఆటా పాటలతో, బోధన పరికరాలతో చిన్నారులకు బోధించే విధానాన్ని తనిఖీ చేసి ప్రతి రోజు ఆహ్లాదకర వాతావరణంలో చిన్నారుల మానసిక వికాసానికి తోడ్పడే విధంగా ఉండాలన్నారు. ఫౌండేషన్ స్థాయిలోనే నైతిక విలువలతో కూడిన ఉన్నత ఆలోచనలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. ఏ ఒక్క చిన్నారి తక్కువ బరువు, ఎత్తు కలిగి ఉండరాదని, పౌష్టిక ఆహారం అందించడం, నిర్దేశిత ప్రమాణాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేయడం జరగాలని ఆదేశించారు. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు ఉన్న అన్ని తరగతులను పరిశీలించారు. విద్యార్థులకు కొన్ని ప్రశ్నలు వేసి విద్యా ప్రమాణాలు తనిఖీ చేశారు. విద్యార్థులకు నిర్వహించే పరీక్షల విధానాన్ని పరిశీలించారు. తానే ఉపాధ్యాయునిగా మారి మూడవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉత్తమ బోధనకు ఉపాధ్యాయులు కట్టుబడి ఉండాలని చెప్పారు. ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని, సమాజం నడవడికను తీర్చిదిద్దుటకు, మార్గదర్శకం ఇచ్చుటకు ఒక సాధనం అన్నారు. గుణాత్మక విద్యను అందించాలని సూచించారు. చిన్నారులకు తయారు చేస్తున్న ఆహారాన్ని తనిఖీ చేశారు. మెనూ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్వహణ, పాఠశాల పరిశుభ్రతలో రాజీ పడరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి సి.వి. రేణుక, ఉప విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర రావు, తహసిల్దార్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపాడు జెడ్పీ పాఠశాలలో అగ్ని ప్రమాదం.

– రెండు గదులు దగ్ధం ఎ విద్యార్థుల్లో భయాందోళన

గాయత్రి వార్తలు



ప్రతిపాడు మండల కేంద్రంలోని వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. పాఠశాల భవనంలోని రెండు గదులు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. అగ్నికీలలు ఎగసిపడటంతో తరగతి గదుల్లో ఉన్న విద్యార్థులు భయంతో బయటకు పరుగులు తీశారు.ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడం ఉపశమనకరం. అగ్నిప్రమాద సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. పాఠశాలలో ఏర్పడిన నష్టం వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు.అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులతో కలిసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. భవన భద్రత, విద్యార్థుల సురక్షపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మీ గొడవ లో బస్సు ఏమి చేసింది రా నాయనా....డ్రైవర్ కి , క్లీనర్ కి మధ్యలో గొడవ: స్కూల్ బస్సుకు నిప్పుపెట్టిన వైనం

గాయత్రి వార్తలు



పాపినేనిపల్లిలో డ్రైవర్, క్లీనర్ మధ్య తలెత్తింది. దీంతో ఆగ్రహించిన క్లీనర్ పెట్రోల్ పోసి బస్సుకు నిప్పంటించాడు. పిల్లలను తీసుకురావడానికి బస్సు బయలుదేరే ముందు ఈ ఘటన జరిగింది. ఈ ఘటనలో స్కూల్ బస్సు డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అదృష్టవశాత్తు బస్సులో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.. కంభం పట్టణానికి చెందిన ఆల్ఫా విద్యా సంస్థల బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది ...

# విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష..

గాయత్రి వార్తలు



సచివాలయంలో విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగాలి. ట్రాన్స్ మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు చేపట్టాలి. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంఓయూలు కుదుర్చుకోవాలి. రాష్ట్రంలో పీఎం కుసుమ్ సహా సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు కావాలి. ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో తమ కార్యాచరణ ప్రారంభించేలా చూడాలని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు నాయుడు..

# నరసరావుపేటలో రైలు పట్టాలపై వ్యక్తి మృతి

గాయత్రి వార్తలు



ఏ1 ఫంక్షన్ హాలు సమీపంలోని రైలుపట్టాలపై మంగళవారం ఒక యాచకుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే రైల్వే పోలీసులకు తెలియజేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి గురించిన వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ప్రైమరీ స్కూల్లో నిపుణభారత్ కార్యక్రమం

గాయత్రి వార్తలు



జాతీయస్థాయిలో విద్యాశాఖలో నిర్వహిస్తున్న నిపుణ్ భారత్ కార్యక్రమం3-9 సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు జి ఎంఈఓ సత్యనారాయణ ప్రైమరీ పాఠశాలలోని ఒకటి నుంచి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టూడెంట్ అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించారు. ఎన్యుమనేటరుగా క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్ శివ రోటి డిఐడిటి కళాశాల స్టూడెంట్ దీపిక టీ లీల పాల్గొన్నారు.

## నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కామెంట్స్

గాయత్రి వార్తలు



మాజీ ఎమ్మెల్యే కాసు,పిన్నెల్లిలపై బ్రమ్మారెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా కండిస్తున్నాం వెల్దుర్తి జంట హత్యలు జరిగిన గంటలోపే స్వయంగా అప్పటి జిల్లా ఎస్పి స్పాట్ కి వెళ్లి ఆధిపత్య పోరే హత్యలకు కారణం అని మీడియా ముఖంగా చెప్పారు పిన్నెల్లి బ్రదర్స్ ని విగ్రహాల దొంగలు అనడం పూర్తిగా హాస్యాస్పదంగా ఉంది మా పార్టీ నేతలపై నిరాధార ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదు.పిన్నెల్లి రామకృష్ణా రెడ్డిపై ఇప్పటి వరకు ఒక్క కేసు అయినా నిరూపితం అయిందా.

# మాతృత్వం లేకుండా పోయింది..

– మురుగు కాలువలో రోజుల పసికందు.



కారంపూడి ఎస్సీ కాలనీలోని మురికి కాలువలో లభ్యమైన పసికందు పసికందును చూసి చలించిన స్థానికులు... కాలువలో నుంచి బయటికి తీసి మృతి చెందిన పసికందుని పూడ్చిన స్థానికులు మానవత్వం మచ్చుకు కూడా లేనట్లు ప్రవర్తించిన సంఘటన ఇది.నిజంగా ఇంత దారుణంగా ఉంటారా మనుషులు అనిపించేలా చేశారు. కారంపూడి ఎస్సీ కాలనీ రోజుల పసికందును మురుగు కాలువలో వేసిన సంచలన ఘటన వెలుగుచూసింది. నవమాసాలు మోసి, ఆ కన్నతల్లి మనసు ఇలా చేయటానికి మనసు ఎలా అంగీకరించిది అని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు....

## అమరావతి మండలం కర్లపూడి గ్రామంలో థాంక్యూ యు సీఎం సార్ కార్యక్రమాన్ని నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





గాయత్రి వార్తలు

రైతుల భూములను భూసమీకరణకు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించిన ఎమ్మెల్యే.రెండవ విడత భూ సేకరణలో అమరావతి మండలంలోని నాలుగు గ్రామాలను కలపడం పై హర్షం వ్యక్తం చేసిన రైతులు రైతులతో కలిసి థాంక్ యు సీఎం ప్లే కార్డులను పట్టుకుని సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.రైతులకు మేలు జరిగే విధంగా రాజధాని కోసం రెండవ విడత భూసేకరణలో భూములను తీసుకునేందుకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కాసు, పిన్నెల్లి పై చేసిన ఆరోపణలు అవాస్తవం

గాయత్రి వార్తలు



మాజీ ఎమ్మెల్యేలు కాసు, పిన్నెల్లిపై ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి చేసిన ఆరోపణలను పూర్తిగా ఖండిస్తున్నట్టు మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలిపారు. వెల్దుర్తి జంట హత్య కేసులో ఘటన జరిగిన గంటలోపే అప్పటి జిల్లా ఎస్పీ స్వయంగా స్పాట్కి వెళ్లి అది అధిపత్యం పోరుతో జరిగిన హత్య అని స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పిన్నెల్లి బ్రదర్ని విగ్రహాల దొంగలు అని పేర్కొనడం హాస్యాస్పదమని విమర్శించారు.

# ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం పాపినేనిపల్లె లో తప్పిన ప్రమాదం..



అల్ప ప్రవైట్ స్కూల్ బస్సు అగ్నికి ఆహుతి బస్సు డ్రైవర్ క్లినర్ మధ్య ఘర్షణ తో బస్ తగలబెట్టి క్లినర్ ..
ప్రమాదం సమయం లో బస్ లో విద్యార్థులు ఎవరు లేకపోవటంతో ఊపిరి పీల్చుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ...

# చిలకలూరిపేట రూరల్ మండలం పేకాట స్థావరాలు పై పోలీసుల ఆకస్మిక దాడి ...

– రూరల్ ఎస్సై జి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ...



కావూరు గ్రామ పరిధిలో కోత ముక్క పేకాటాడుతున్న నలుగురిని చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి అనిల్ కుమార్ వారి సిబ్బంది సహాయంతో అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 4500/- నగదు స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేయడమైనది. అదేవిధంగా బొప్పుడి గ్రామ పరిధిలో కోత ముక్క పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2800/- రూపాయలను స్వాధీనపరచుకొని కేసు నమోదు చేయడమైనది...

# అమరావతిలో రెండో విడత భూ సమీకరణ



7 గ్రామాల్లో 16,666 ఎకరాల సమీకరణ.భూ సమీకరణ బాధ్యత %జ=ణూ% కమిషనర్‌కు అప్పగింత.అమరావతి మండలంలోని 4 గ్రామాల్లో భూ సమీకరణ.వైకుంఠపురంలో 1,965 ఎకరాలు, పెద్దమద్దూరులో 1,018 ఎకరాల సమీకరణ.తుళ్లూరు మండలంలో 3 గ్రామాల్లో భూ సమీకరణ.

# నేడు కేంద్ర మంత్రులతో ఏపీ మంత్రి నారా లోకేశ్ కీలక భేటీ.!

కేంద్ర మంత్రులతో భేటీ కోసం ఢిల్లీకి చేరుకున్న ఏపీ మంత్రులు లోకేశ్, అనిత.
'మొంథా' తుపాను నష్టంపై నివేదిక అందజేయనున్న మంత్రులు.
హోంమంత్రి అమిత్ షాతో కీలక సమావేశం.
వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్‌తోనూ భేటీ.



ఆంధ్రప్రదేశ్ మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత ఈ రోజు ఢిల్లీలో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలో 'మొంథా' తుపాను సృష్టించిన నష్టంపై కేంద్ర మంత్రులతో వారు కీలక సమావేశంలో పాల్గొననున్నారు. ఈ భేటీలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లను కలవనున్నారు. తుపాను ప్రభావం వల్ల రాష్ట్రంలో జరిగిన నష్టాన్ని అంచనా వేస్తూ రూపొందించిన సమగ్ర నివేదికను వారు కేంద్ర మంత్రులకు అందజేయనున్నారు. రాష్ట్రానికి అవసరమైన సహాయంపై చర్చించనున్నారు. ఈ సమావేశం కోసమే మంత్రులు లోకేశ్, అనిత నిన్న రాత్రి ఢిల్లీకి చేరుకున్నారు. .

# “ప్రతి ఇంటికి సంక్షేమం” లక్ష్యంతో ముందుకు వెళ్తున్న ఎన్డీఏ కూటమి - నవీన్ కుమార్

**శ్రీకాళహస్తి, (గాయత్రి వార్తలు) రిపోర్టర్ : రంజిత్**

ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు పసుపులేటి నవీన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెన్షన్ పంపిణీ పేదలు, వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ప్రభుత్వ పరిరక్షణను అందించే కీలక సంక్షేమ చర్య అని పేర్కొన్నారు. ఈ నెలలో వేలాది మంది అర్హులకు ఆర్థిక సహాయం చేరినట్లు తెలిపారు. ప్రజల్లో కనిపించిన సంతృప్తి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రభావాన్ని ప్రతిబింబిస్తోందని నవీన్ కుమార్ పేర్కొన్నారు. “జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాటప్రకారయ ప్రతి అర్హుల ఇంటికి సంక్షేమం చేరేలా చర్యలు కొనసాగుతాయి. పారదర్శక వ్యవస్థ ద్వారా లబ్ధిదారులందరికీ పథకాలు చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాం,” అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రాన్ని సంక్షేమం మరియు అభివృద్ధి దిశగా నడిపిస్తున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మరియు ఎన్డీఏ కూటమి నాయకులకు జనసేన నాయకుడు ధన్యవాదాలు తెలిపారు

# జమ్మిగూడెం సర్పంచ్ రేసులో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో ముద్దిన వెంకట నర్సమ్మ నామినేషన్



**గాయత్రి వార్తలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం జమ్మిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల కోసం బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో శ్రీమతి ముద్దిన వెంకట నర్సమ్మ మంగళవారం నామినేషన్ వేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జుజ్జూరి వెంకన్న, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీ రామూర్తి, నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ, మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, మరియు సీనియర్ నాయకులు కాసాని చంద్రమోహన్, మోహన్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఈ నామినేషన్ ప్రక్రియ జరిగింది. ?జమ్మిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, శ్రీమతి ముద్దిన వెంకట నర్సమ్మ వెంట భారీ ర్యాలీగా గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు చేరుకున్నారు. అనంతరం ఆమె సర్పంచ్ పదవికి తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ముద్దిన రాములు, మిద్దిన కొండయ్య, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పాల్గొన్నారు.

# బత్తినయ్య కోన ఘటనపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి

**- అధికారుల చురుకైన చర్యలు, స్థానికుల సహకారంతో వరదలో చిక్కుకున్న భక్తులు సురక్షితం**

**ఏర్పేడు మండలం, డిసెంబర్ 2 (గాయత్రి వార్తలు ) రిపోర్టర్ : రంజిత్**

ఎర్పేడు మండలం ముసలిపేడు గ్రామం సమీపంలోని బత్తినయ్య కోనలో వరద ప్రవాహం కారణంగా దర్శనార్థం వెళ్లిన భక్తులు అడవిలో చిక్కుకుపోయిన ఘటనపై శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి వెంటనే స్పందించారు.



పరిస్థితిపై సంబంధిత అధికారులను సంప్రదించి వివరాలు తెలుసుకొని, భక్తులు ఎలాంటి ప్రమాదం లేకుండా సురక్షితంగా బయటపడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎమ్మెల్యే సూచనల మేరకు తహశీల్దార్ భార్గవి, ఎంపీడీవో సౌభాగ్యమ్మ ఫైర్ సిబ్బందితో కలిసి వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు. రెండు రెస్క్యూ టీంలను ఏర్పాటు చేసి జేసీబీలు, ట్రాక్టర్లు, రోప్లు ఉపయోగించి వరదలో ఇరుక్కున్న భక్తులను ఒక్కొక్కరిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.రక్షణ చర్యల్లో అధికారులు మాత్రమే కాదు, స్థానిక ప్రజలు కూడా కీలక పాత్ర పోషించారు. గ్రామస్థులు, యువకులు భారీ వరద ప్రవాహం మధ్య అధికారులు నిర్వహిస్తున్న ఆపరేషన్లో సహకరిస్తూ భక్తులను రక్షించడానికి శ్రమించారు. అధికారుల చురుకైన చర్యలు, స్థానికుల స్వచ్ఛంద సహకారం కారణంగా భక్తులు సురక్షితంగా ముసలిపేడుకు చేరుతున్నట్లు సమాచారం.ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి నిరంతరం అధికారులతో సమన్వయం చేస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని, అందరూ క్షేమంగా చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు అధికారులను స్థానిక ప్రజలను ఆయన అభినందించారు

# “మానవ సేవే మాధవ సేవ” అనే స్ఫూర్తితో గ్రేస్ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో అన్నదాన కార్యక్రమం

**గ్రేస్ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక అన్నదాన కార్యక్రమం**



**గాయత్రి వార్తలు**

యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,మా సోదరుడు మరియు ట్రస్ట్ సభ్యుడు చల్లగుల్ల వినయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని,మయూరి నగర్, మియాపూర్‌లోని గ్రేస్ ఓల్డ్ ఏజ్ హోమ్ వద్ద ప్రత్యేకమైన అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.“మానవ సేవే మాధవ సేవ” అనే మహోన్నత స్ఫూర్తితో,ఈ కార్యక్రమం ద్వారా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మరియు అనాథ పిల్లలకు భోజన వితరణ అందించారు.అనంతరం కేక్ కటింగ్ చేసి, స్వీట్స్ పంపిణీ చేయడం ద్వారా వినయ్ పుట్టినరోజు వేడుకను ఆనందోత్సాహాలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలు, వృద్ధులు, అనాథల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.ఇంతకుముందు కూడా ట్రస్ట్ ఆధ్వర్యంలో పుట్టినరోజు సందర్భాలను సేవా కార్యక్రమాలుగా మార్చి, పేదలకు ఉచిత అన్నదాన సేవను అందిస్తున్నామని పేర్కొన్నారు. మానవతా విలువలను విస్తరించడం ట్రస్ట్ యొక్క ప్రధాన లక్ష్యమని,అలాగే యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక మందికి ఉచిత సేవలు అందించి ప్రజల మన్ననలు పొందుతున్నామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో ఉదయ్ కిరణ్, వంశీ, గొకినేపల్లి రమేష్, వినోద్, కామినేని వాసు, సతీష్, సాయి నిఖిల్, వినయ్, భార్గవ్ తదితర సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అడవిలో చిక్కుకున్న భక్తుల కోసం రెస్క్యూ ఆపరేషన్ దామోదరం రెడ్డి ముందుండి పర్యవేక్షణ



**ఏర్పేడు మండలం, డిసెంబర్ 2(గాయత్రి వార్తలు) రిపోర్టర్ : రంజిత్**

బతినయ్య కోనకు వెళ్లిన భక్తులు తిరుగు ప్రయాణంలో వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో మార్గం తప్పి అడవిలో చిక్కుకుపోయిన ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే ఏర్పేడు మండల అధికారులు మరియు స్థానిక నాయకులు వారి రక్షణ చర్యల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి, ఏర్పేడు మండలంలతో కలిసి స్థలాన్ని పర్యవేక్షించారు. భక్తులు సురక్షితంగా తిరిగి రావడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తుల కుటుంబాలను ధైర్యపరుస్తూ దామోదరం రెడ్డి మాట్లాడుతూ,“అడవిలో చిక్కుకున్న భక్తులందరూ క్షేమంగా బయటపడాలని ఆకాంక్షిస్తున్నాం. అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. కుటుంబ సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు” అని తెలిపారు.రక్షణ చర్యల్లో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, అరుణ్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో జనవరి నుంచి రూ.25 లక్షల వైద్య బీమా.!

ఏపీ పేదలకు శుభవార్త.. జనవరి నుంచి రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం.ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారన్న మంత్రి అచ్చెన్నాయుడు.శ్రీకాకుళంలో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి అచ్చెన్నాయుడు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక శుభవార్తను అందించింది. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ జనవరి నుండి రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఒక కీలక నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు.శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, తమ ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. కేవలం తన నియోజకవర్గంలోనే ఇప్పటివరకు సీఎం సహాయనిధి ద్వారా రూ. 2.10 కోట్ల విలువైన సాయాన్ని అందించారు...

**పల్నాడు జిల్లా మాచర్ల సమీపంలోని సాగర్ కుడి కాలువలో దూకినప్రేమజంట ప్రియురాలు మృతదేహం లభ్యం ప్రియుడు మృత దేహం కోసం గాలింపు ఇరువురు మాచర్ల**



**వాసులు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది....**